శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వేదగిరిపై సరస్వతిదేవి అలంకారం



**నెల్లూరురూరల్, అక్టోబరు2 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న శరన్న వరాత్రి మహోత్సవాల్లో ఆదివారం ఆదిలక్ష్మీ అమ్మవారు సరస్వతిదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ప్రతినిత్యం ఆదిలక్ష్మీదేవి సర్వాలంకారశోభితంగా వివిద అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని, భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి విద్యాలక్ష్మి అలంకారం చేస్తారు.

## బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యంవైపు అడుగులు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త** బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యంవైపు తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని..గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థకు నాందీపలికి ప్రజలకు సుపరిపాలన ఒదిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ప్రాసె సింగ్శాఖామంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొ న్నారు. మహాత్మాగాంధీ 153వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్బాబుతో కలిసినెల్లూరులోని గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ జాతిపిత కలలుగన్న గ్రామ స్వ రాజ్యస్థాపనకు తమ ప్రభుత్వం నాందీ పలి కిందన్నారు. గ్రామ-వార్డు సచివాలయవ్యవస్థ ద్వారా ప్రజలకు సుపరిపాలన అందజేస్తూ గాంధీజీ ఆశయస్థానకు తమ ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. ఇక ప్రజలలో అసమానతను తొలగించేలా నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బడుగు బలహీనవర్గాలకు కేటా యిం చామన్నారు. అహింసే ఆయుధంగా ఎంతో ఓర్పు-నేర్పుతో బ్రిటీషర్లపై పోరాడి భారతదేశానికి స్వాతంత్రం సమకూర్చిన ఘనత పూజ్య బాపూజీకి దక్కుతుందన్న మంత్రి గాంధీ చూపిన పోరాటమార్గం ప్రపంచానికే ఆదర్శమన్నారు. మనమంతా ఆ మహనీయునిబాటలో నడిచి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులం అవుదామని కాకాణి గోవర్ధన్రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో జేసీ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ హరిత, నెల్లూరు ఆర్డిఓ మలోల తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ స్థల ఆక్రమణపై విచారణకు ఆదేశం




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** స్థానిక మూలాపేటలోని నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన స్థలాన్ని ఆక్రమించిన వ్యవహారంపై విచారణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జిల్లా విద్యాశా ఖాధికారిని, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్లను ఆదేశించారు. స్థానిక మూలాపేటలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీషు మీడియంహైస్కూల్ యాజమాన్యం నెల్లూరు నగరపాలక సంస్థ స్థలాన్ని ఆక్రమిం చారని న్యాయవాది, మాజీ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు పాముల హరిప్రసాద్ రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని అనైతికంగా ఆక్రమణ చేసిన ఈ విద్యా సంస్థ గుర్తింపును రద్దు చేయ వలసిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు మాసంలో చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ స్పందిస్తూ ప్రభుత్వ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కొరకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన వ్యవహార విషయంలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా విద్యా శాఖాధికారిని, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్లను ఆదేశించారు. ఈ విషయమై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూ రు జిల్లా విద్యా శాఖాధికారిని వివరణ కోరగా డిప్యూటి డిఇఒను విచారణ ఆధి కారిగా నియమించామని తెలిపారు. విచారణ అధికారి ఇచ్చిన రిపోర్టును సమ ర్పించిన తరువాత చర్యలు తీసుకోగలమని తెలియజేశారు. ఇదే విషయాన్ని కూడా నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ను వివరణ కోరగా అమె పరిశీలిస్తామని తెలిపారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యకు ఘన స్వాగతం





**వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త** మూడు రోజులు జిల్లా పర్యటన నిమిత్తం నెల్లూరుకు విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడుకి వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్లో అదికారులు,ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.తిరుపతి ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆదివారం మధ్యాహ్నం 4.20,గంటలకు వెంకటాచలంలోని స్వర్ణభారత్కు చేరుకున్న వెంకయ్యనాయడుకి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి,జిల్లా కలెక్టర్ చక్రధర్బాబు,జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,నెల్లూరు నగర కమిషనర్ హరిత, ఆర్డివో మలోల,పలువురు ప్రముఖులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అదికారులతో,ప్రముఖులు,స్దానికులతో వెంకయ్యనాయడు కాసేపు ముచ్చటించారు.

## కొండబిట్రగుంటలో వైభవంగా గరుడ సేవ మహోత్సవం

**బిట్రగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి హైదరాబాద్కు చెందిన పంతుల ప్రవీణ్కుమార్, నాగశిరీష దంపతులు శ్రీవారికి గరుడ సేవ మహోత్సవం నిర్వహించారు. నవరాత్రి సందర్భంగా జరిగిన ఈ గరుడ సేవలో గోవిందనామ స్మరణతో భక్తుల సందడితో కనుల పండుగగా జరిగింది.

## మహాత్ముని స్ఫూర్తితో అభివృద్ధికి తోడ్పడుదాం



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నగరపాలక సంస్థ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది తో డ్పడాలని మేయర్ పొట్లూరి స్రవంతి, కమిషనర్ హరితలు పేర్కొన్నారు. గాంధీజీ 153వ జయంతిని పురస్క రించుకుని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రప టానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్లు మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని, అహింసాయుతమైన గాంధీజీ అడుగుజాడల్లో దేశం ఉన్నత ఖ్యాతిని పొందుతుందని తెలిపారు. గాంధీజీ ఆశయాలతో రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆలిండియా 60వ ర్యాంకు సాధించడం గర్వించదగ్గ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమిష్టి సహకారంతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి కార్పొరేషన్ చేరుకుంటుందని వారు ఆకాంక్షించారు. గాంధీజీ జయంతికి ఆరంభించిన సచివాలయ వ్యవస్థ ఏర్పాటై మూడు సంవత్సరాలు గడిచిన సందర్భంగా కార్యదర్శులు, వలంటీర్లకు మేయర్, కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పథకాల అమలు క్షేత్రస్థాయి వరకు పారదర్శకంగా జరుగుతుందని, మహాత్ముని ఆశయ సాధనకై కార్యదర్శులంతా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్కుమార్యాదవ్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, కార్పొరేటర్లు మొయిళ్ల గౌరి, యాకసిరి వాసంతి, చేజర్ల మహేష్బాబు, విజయ భాస్కర్రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, సత్తార్, నరసింహగిరి, వేలూరు మహేష్, నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో మాతంగీశ్వరి అలంకారం



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** కావలి శివాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మాతంగీశ్వరి దేవి అలంకారాన్ని ఆలయ వంశ పారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆం ్.ఎస్.శశిధర్గురుకుల్ చేశారు. భక్తులు దర్శించుకొని తరించారు. రాత్రి దేవీ ఆలయ ఉత్సవం జరిగింది.

## వ్యవసాయశాఖపై గురుతర బాధ్యత : మంత్రి కాకాణి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త** దేశ జనాభాలో 65 శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని..ఈ నేపథ్యంలో రైతాంగానికి అండగా వుంటూ వారికి మెరుగైన సేవలందించాల్సిన గురుతర బాధ్యత వ్యవసాయశాఖ అధికారులపై వుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ప్రాసెసింగ్శాఖామంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సంఘం ఆదివారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞానమందిరంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికశాతం వ్యవసాయరంగంపై ఆధారపడివున్నందున రైతాంగ శ్రేయస్సు కోసం, రైతు సంక్షేమం కోసం పనిచే యాల్సిన గురుతర బాధ్యత వ్యవసాయశాఖ అధికా రులపై వుందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రైతుల సంక్షేమానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తోందన్న మంత్రి వ్యవసాయ రంగ అభ్యున్నతికై ముఖ్యమంత్రి అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రైతుభరోసాకేంద్రాల ఏర్పాటు.. వైఎస్ఆర్ రైతుభరోసా పేరిట ఆర్థికసాయం, ఏ సీజన్లో పంట దెబ్బతింటే అదే సీజన్లో ఇన్పుట్ సబ్సిడీ చెల్లింపు వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను వ్యవసాయరంగంలో అమలుచేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భారత స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజు ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజసేవలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం అభినందనీయమన్న మంత్రి వ్యవసాయశాఖలో ఎంతోకాలంలో పెండింగ్లో వున్న పదోన్నతుల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

**గ్రామస్థాయిలోనే రైతుల సమస్యల పరిష్కారం :** కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముకని..రైతుల సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేలా ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుభరోసా, ఇన్పుట్ సబ్సిడీ, ఈ-క్రాప్ బుకింగ్ వంటి అనేక పథకాలను అమలుచేయడంతోపాటు గ్రామస్థాయిలోనే రైతుల అవసరాలు తీర్చేలా రైతుభరోసాకేంద్రాలను ఏర్పాటుచేయడం జరి గిందన్నారు. కాగా గాంధీజయంతి నాడు వ్యవసాయశాఖ అధికారుల సంఘం ప్రతినిధులు రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం అభినందనీయమన్న కలెక్టర్ జాతిపితను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి-కలెక్టర్లు రక్తదానశిబిరం ప్రారంభించడంతోపాటు రక్తదానం చేసిన 150 మందికిపైగా వ్యవసాయశాఖ అధికారులు- సిబ్బందికి సర్టిఫికేట్లు అందజేశారు. వ్యవసాయశాఖ అధికారుల సంఘ ప్రతినిధులయిన హరికరుణాకర్రెడ్డి, నాగమోహన్, కన్నయ్య, శివనాయక్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, నెల్లూరు ఆర్డిఓ మలోల, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్రాజు పాల్గొన్నారు.

## సమాజహితం కోసం నిస్వార్ధసేవ చేసిన మహనీయులు



**నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** మహాత్మా గాంధీ, లాల్బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకుని మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్ర మోహన్రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్అజీజ్, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు టీడీపీ నాయకులతో కలిసి నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందని మచ్చలేని మహా నాయకుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని, అలాంటి మహోన్నత వ్యక్తులు ప్రస్తుతం అరుదుగా కనిపిస్తున్నారని అన్నారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, తిరిగి మూరు సంవత్సరాల క్రితం ఏపీకి స్వాతంత్ర్యం పోయిందన్నారు. ఆంధ్రరాష్ట్రంలో స్వతంత్రంగా బతికే హక్కు లేకుండాపోయిందని మండిపడ్డారు. భారతదేశ పౌరుడుకి ఇతర రాష్ట్రాల్లో ఉన్న హక్కులు ఆంధ్రాలో లేకుండా పోయాయన్నారు. వైసీపీ ప్రజా ప్రతినిధుల వల్ల ఏపీ ప్రతిష్ట మంట కలిసిందని, రాష్ట్ర ప్రతిష్టను కాపాడుకోవడం మన హక్కుఅని, మన బిడ్డల, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆనాడు స్వాతంత్ర్యం కోసం ఏవిధంగా పోరాడేమో తిరిగి అలాగే నేడు రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇంత ఘోరమైన పరిపాలన ఏప్పుడూ చూడలేదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పోరాడి తాడోపేడో తేల్చుకుందామని పిలుపునిచ్చారు. అర్ధరాత్రి ఆడబిడ్డ రోడ్డుపై తిరిగిన నాడు స్వాతంత్ర్యం వచ్చినట్లు అని ఆనాడు గాంధీ చెప్పారని నేడు ఏపీలో ఇంట్లో నివసించే మహిళలకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని.రమణయ్య, గంజాం.రాఘవేంద్ర, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, కప్పిర.శ్రీనివాసులు, దర్శి.హరికృష్ణ, తాళ్ళపాక.అనూరాధ, సాభిర్ఖాన్, జలదంకి.సుధాకర్, నారా.శ్రీనివాసులునాయుడు, ఖాదర్బాషా, గోడ.పద్మ, గంగాధర్, సుశీలమ్మ, శ్రీదేవి, బొమ్మి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి స్ఫూర్తిప్రధాత బాపూజీ :ఎమ్మెల్యే



**కందుకూరు,అక్టోబర్2,ప్రభాతవార్త** భారత ప్రజలను బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తి కలిగించి ప్రపం చా నికే శాంతి స్ఫూర్తిప్రధాత, ఆదర్శంగా నిలిచిన వ్యక్తి మహాత్మా గాంధీజీ అని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్రెడ్డి కొనియాడారు.153వ గాంధీ జయంతి వేడుకలను ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రారం భించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు.తహశీల్దార్ కార్యాల యం,వెంకటనారాయణ బజార్లోని గాంధీజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొనిప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రజలు స్వేచ్ఛా వాయువులో ఉంటానికి తనజీవితాన్ని వినియోగించారని చెప్పారు.శాంతికి ప్రతిరూపంగా మారి అహింసా మార్గంలోనే స్వాతంత్రం రావడానికి కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయ స్సా ర్సీపీ నాయకులు ఎస్కె రఫీ,వెంకటరావు,రహీం ,ముప్పవరపు కిషోర్,ఆర్యవైశ్య నాయకులు చక్కా కేశవరావు,శివ,చీదళ్ల వేణుగోపాల్,బ్రాహ్మణ సంఘం నాయకులు హాజరైయ్యారు.ఆర్డీవో కార్యాల యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆర్డీవో సుబ్బారెడ్డి మ హాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు .తహశీల్దార్ కార్యాల యం లో సీతారామ య్య, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మనోహర్ ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## చదువుల తల్లి సరస్వతి అలంకారంలో శ్రీరాజరాజేశ్వరి



**నెల్లూరు అక్టోబర్ 02 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం సంపుటీకరణ చండీ హోమం, అభిషేకాలు నిర్వహించిన అర్చకస్వాములు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలందుకున్న రాజరాజేశ్వరి అలాగే అష్టాదశ శక్తిపీఠాల నుండి తెప్పించిన సామగ్రితో కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించి శ్రీకామరూపాదేవి, మాధవేశ్వరిదేవి అలంకారాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్మన్ రత్నం జయరాం, ఈవో గిరికృష్ణ, ఆలయ ఆహ్వాన కమిటి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**అక్షరాభ్యాసం చేసిన ఎమ్మెల్యే** మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం చదవుల తల్లి శ్రీసరస్వతిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించారు. ఆలయంలో భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి పలవురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి ఆశీర్వచనాలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**శ్రీసరస్వతి దేవిగా పూజలందుకున్న శ్రీకన్యకా పరమేశ్వరి**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని స్టోన్హౌస్ పేటలో భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఏడవరోజు ఆదివారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరిగాయి. సాయంత్రం అమ్మవారికి ప్రసాదాలు నైవేద్యంగా సమరి ్పంచి వివిధ రకాల విద్యాసామగ్రితో అమ్మవారి ప్రాంగణాన్ని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాద్, పాలకమండలి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు భక్తులకు తీర్ధప్రసాద వినియోగాలను అందించారు.

## వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్న 'ఇందూరు'



**ఆత్మకూరు, అక్టోబర్2,ప్రభాతవార్త:** నెల్లూరు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డిల సమక్షంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఇం దూరు వెంకటరమణారెడ్డి తన అనుచరులతో ఆది వారం వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. నెల్లూ రులోని మేకపాటి నివాసంలో ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి, మాజీ ఎంపి రాజమోహన్రెడ్డిలను ఇందూరు వెంకటరమణారెడ్డి కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.ఈసందర్భంగా తొలుత పార్టీ కండువాకప్పి ఇందూరు వెంకటరమణారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. వారి సమక్షంలో వారి అనుచరులకు మేకపాటి విక్రమ్రెడ్డి పార్టీ కండువాలుకప్పి స్వాగతించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజమోహన్రెడ్డి మాట్లాడుతూ ఒరిస్సా సిఎం నవీన్పట్నాయక్ లా ఆంధ్రాకు జీవితకాలం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలించడం తథ్యమన్నారు. రాష్ట్రాన్ని ఓవైపు పారిశ్రామికంగా, మరోవైపు వ్యవసాయరంగంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రావడం తథ్యమని, తద్వారా ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా తప్పక వస్తుందన్నారు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో , రాష్ట్రంలో భారీగా వైఎస్ఆర్సిపిలో చేరికలు న్నాయని, అందరూ వైసిపివైపే చూస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపితోనే రాష్ట్రం సంక్షేమాభివృద్ధి సాధ్యమని భావించి పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్మకూరు టాప్-10లో ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆలోచనలకు , ఆయన పాలన పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలో వారికి కూడా ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. ఇంకా చాలా మంది వైసిపిలో చేరాలని చూస్తున్నారన్నారు. మార్కెట్కమిటీ మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ఉండే పోలింగ్ బూత్లలో చాలా చోట్ల టిడిపికి ఏజెంట్లు కూడా కరువవుతారన్నారు. ప్రచారం తక్కువ పని ఎక్కువ చేసే కుటుంబం మేకపాటివారిదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గత ప్రభుత్వంలా కాకుండా ప్రజా సంక్షేమానికి పెద్దపీటవేశారన్నారు. ఆత్మకూరు రూరల్ పరిధిలో త్వరలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి సమక్షంలో భారీగా వైసిపిలో చేరికలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్సొసైటీ ప్రెసిడెంట్ నాగులపాటి ప్రతాప్రెడ్డి, ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సంఘం ఆదివారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞానమందిరంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 65 శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని..ఈ నేపథ్యంలో రైతాంగానికి అండగా వుంటూ వారికి మెరుగైన సేవలందించాల్సిన గురుతర బాధ్యత వ్యవసాయశాఖ అధికారులపై వుందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రైతుల సంక్షేమానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తోందన్న మంత్రి వ్యవసాయ రంగ అభ్యున్నతికై ముఖ్యమంత్రి అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రైతుభరోసాకేంద్రాల ఏర్పాటు..వైఎస్‌ఆర్ రైతుభరోసా పేరిట ఆర్థికసాయం, ఏ సీజన్‌లో పంట దెబ్బతింటే అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపు వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను వ్యవసాయరంగంలో అమలుచేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భారత స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజు ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజసేవలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం అభినందనీయమన్న మంత్రి వ్యవసాయశాఖలో ఎంతోకాలంలో పెండింగ్‌లో వున్న పదోన్నతుల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. గ్రామస్థాయిలోనే రైతుల అవసరాలు తీరుస్తున్నాం : కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముకని..రైతుల సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేలా ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఈ-క్రాప్ బుకింగ్ వంటి అనేక పథకాలను అమలుచేయడంతోపాటు గ్రామస్థాయిలోనే రైతుల అవసరాలు తీర్చేలా రైతుభరోసాకేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కాగా గాంధీజయంతి నాడు వ్యవసాయశాఖ అధికారుల సంఘం ప్రతినిధులు రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం అభినందనీయమన్న కలెక్టర్ జాతిపితను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి-కలెక్టర్లు రక్తదానశిబిరం ప్రారంభించడంతోపాటు రక్తదానం చేసిన 150 మందికిపైగా వ్యవసాయశాఖ అధికారులు-సిబ్బందికి సర్టిఫికేట్లు అందజేశారు. వ్యవసాయశాఖ అధికారుల సంఘ ప్రతినిధులయిన హరికరుణాకర్‌రెడ్డి, నాగమోహన్, కన్నయ్య, శివనాయక్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజు యథేచ్ఛగా మాంసం విక్రయాలు



**బిట్రగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో బోగోలు, ఇబ్రహీంపేట బజారు సెంటర్‌లలో ఆదివారం గాంధీ జయంతి నిర్వహిస్తున్న తరుణంలో యథేచ్ఛగా మాంసం దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. గాంధీ జయంతి రోజు మద్యం, మాంసం విక్రయించడం నిషేధమని తెలిసినప్పటికీ ఈ విక్రయాలు జరుగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.

## జలదంకిలో బి.జె.పి ప్రజాపోరు

**జలదంకి, అక్టోబర్2, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో ఆదివారం భారతీయ జనతాపార్టీ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా 9వమైలు కె.యు రోడ్ సెంటర్, అనంతరం స్తానిక బస్టాండ్ కూడలిలో ఈపోరును చేపట్టారు. బి.జె.పి మండలాధ్యక్షుడు మారెళ్ళ.బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వీధి సమావేశంలో వై.సి.పి ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక పాలన, అభివృద్ధి నిరోధక విదానం తదితరాలను ఎండగట్టారు. ఆరునెలల్లో అందమైన, అవినీతి రహిత పాలనను అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటనిలబెట్టుకోలేక పోయాడు అందుకే సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేత చల్లా. హనుమారెడ్డి, బండారు. తిరుపతిరెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ వడ్డే. శ్రీనాద్‌రెడ్డి, ఎం.పి.టి.సి కుట్టుబోయిన. మధవరావు యాదవ్, ఉదయగిరి ఉదయగిరి నియోజకవర్గ ప్రజాపోరు కన్వీనర్ కదిరి వెంకటరంగారావు, కోకన్వీనర్ చుండి. హరిగోపాల్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి మేకపాటి. మాల్యాద్రి నాయుడు, మండల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు గాంధీ, శాస్త్రిలకు నివాళులు. ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా జలదంకికి విచ్చేసిన బా.జా.పా నేతలు మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్తానిక ఆర్.టి.సి బస్టాండ్‌లో దివంగత నేతల చిత్రపటాలను వుంచి పూలమాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలగూర్చి కొనియాడారు.

## జాతిపితకు ఎన్‌జిఓ సంఘనేతల నివాళి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గాంధీజయంతి పురస్కరించుకొని ఆదివారం నెల్లూరు దర్గామిట్టలోని ఎన్‌జిఓహోమ్‌లో జాతిపితకు ఎన్‌జిఓ సంఘనేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎన్‌జిఓ సంఘ జిల్లా అధ్యక్షకార్యదర్శులైన మన్నేపల్లి పెంచలరావు-నాయుడు వెంకటస్వామిలు మాట్లాడుతూ దేశానికి ఖ్యాతితెచ్చిన వారిలో అగ్రగణ్యులుగా మహాత్మాగాంధీ నిలిచారన్నారు. స్వాతంత్రం అనగానే మొదట గుర్తుకొచ్చేది మహాత్మాగాంధీనేనన్న ఎన్‌జిఓ సంఘనేతలు సత్యమేవ జయతే అంటూ సత్యాగ్రహం గొప్ప ఆయుధమని నిరూపించాడన్నారు. జాతిపితతోపాటు నేడు లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతిగా పేర్కొన్నవారు అటువంటి మహనీయులు చూపిన అడుగుజాడలలో అందరూ నడవాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులయిన బండారుపల్లి వెంకటేశ్వర్లు, నందిమండలం ఆంజనేయవర్మ, లక్కాకుల పెంచలయ్య, గంగపట్నం మాధవయ్య, తుమ్మల చంద్రశేఖర్, కడెం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశించిన విధంగా గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం పంచాయతీ సర్పంచ్ విజయమ్మ . ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ ప్రజలు గ్రామాల్లోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించుకునేందుకు ఈ గ్రామ సభలను వేదికగా ఉపయోగించుకోవాలనా న్నరు. పూజ్య బాపూజీ ఆశించిన విధంగా గ్రామాలే జాతికి పట్టుకొమ్మలని కొనియాడారన్నారు. అంతకుముందుకు మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, ఉప సర్పంచ్ మైనుద్దీన్, జుబేర్ బాషా, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు ఉన్నారు.

## దాతల చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** మూలా నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో ఆదివారం సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి 400 మంది చిన్నారులకు పలకలు, పెనుకనలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య మాట్లాడుతూ ఈ మూలా నక్షత్ర పర్వదిన సందర్భంగా కోవూరుకు చెందిన కె. సుధాకర్‌రెడ్డి దంపతులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని చిన్నారులకు విద్యాపరమైన వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మదన్‌మోహన్‌రెడ్డి కె. రాజేష్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ , తదితరులు ఉన్నారు.

## ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో గాంధీజీకి నివాళులు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని ఆదివారం నెల్లూరులోని ఉపాధి కల్పనా కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్‌తోపాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను మననం చేసుకున్నారు.

## కలెక్టర్‌చే యువజనోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14న నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగే యువ జనో త్సవాలకు సంబంది ంచిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరి ంచారు. యువజనోత్స వాలలో భాగంగా ఆరు విభాగాలలో (చిత్ర లేఖనం, గేయరచన, ఫోటోగ్రఫీ, సాంస్కృతిక నృత్య పోటీలు, వకృత్వ పోటీలు, యువసంవాద్) పోటీలు నిర్వహించడం. .విజేతలకు బహుమతులు-దృవీకరణపత్రాలు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9963533440 నెంబర్‌ను సంప్రతించాలన్నారు.

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైసీపీతోనే



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని,. గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలోఆదివారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు పాటుపడి ఆ మహనీయుని అడుగుజాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు జుబేర్ బాషా, ఎం. చిరంజీవి, శివకుమార్‌రెడ్డి, అంజన్‌రావు, కె. ప్రసాద్, రాజగోపాల్, తదితరులు ఉన్నారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు




**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాభివృద్ధికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీలో ఆదివారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. అంతుకు ముందు మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఉప సర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు ఉన్నారు.

## అహింసా మార్గంలోనే ఏదైనా సాధించవచ్చు



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చునని పూజ్య బాపూజీ నిరూపించారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదివారం ఆయన జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అయనే అన్నారు. ఈ కారణంగానే ఐక్యరాజ్యసమితి మహాత్ముని పుట్టిన రోజు అయిన అక్టోబర్ 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారని, ఇది భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. అంతుకు ముందు టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్, మురళీకృష్ణారెడ్డి, కె. గోపాల్, ఎస్‌కే నాసిర్, అశోక్, రవి, లక్ష్మయ్య, వేమయ్య, తదితరులు ఉన్నారు.

## గాంధీజయంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే



**ఉదయగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నియోజకవర్గ వైసిపి ప్రచార కార్యదర్శి శాంతకుమారి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు స్వాతంత్రం సాధించాలంటే హింస ఒక్కటే మార్గం కాదని అహింసతోనే ప్రపంచాన్ని జయించవచ్చునని నిరూపించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీని కొనియాడారు. ఉప్పుసత్యాగ్రహం, సహాయనిరాకరణ లాంటి ఉద్యమాలతో యావత్తు దేశప్రజలలో స్వరాజ్యస్ఫూర్తిని రగిలించారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల పార్టీ కన్వీనర్ అక్కిరెడ్డి బాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## అడ్‌హక్ పదోన్నతులపై రెవెన్యూశాఖలో చర్చ

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న నలుగురికి డిప్యూటీ తహసీల్దార్లుగా అడ్‌హక్ పదోన్నతులు కల్పించడం ప్రస్తుతం ఆశాఖలో చర్చనీయాంశమైంది. ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో, దుత్తలూరు, దగదర్తి తహసీల్దార్ కార్యాలయాలలో సిబ్బంది కొరత వున్న నేపథ్యంలో నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు అడ్‌హక్ పదోన్నతులు కల్పించి ఆయా కార్యాలయాలలో పోస్టింగ్‌లు ఇవ్వడం అవసరం అయినప్పటికీ ఆ ప్రక్రియ జరిగిన వైనం నిబంధనల మేరకు జరగలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అందుకు అవసరమైన డిప్యూటీ తహసీల్దార్లను నియమించే ఉద్దేశంలో రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి మండలంలో రీ-సర్వేకి ఒక డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించే ప్రక్రియ నేడోరేపో జరుగనుంది. రెవెన్యూశాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నవారికి ఇందులో భాగంగా డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించనున్నారు. ఈ ప్రక్రియ నడుస్తుండగా జిల్లాలో హడావుడిగా అడ్‌హక్ పదోన్నతులు కల్పించడమేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అడ్‌హక్ పదోన్నతులు ఇచ్చే ప్రక్రియలో సీనియారిటీ కూడా పాటించలేదని ప్రస్తుతం అడ్‌హక్ పదోన్నతులు కల్పించినవారికన్నా సీనియర్లు ముప్పైకిమందికి పైగా జిల్లాలో వుండగా వారందరినీ కాదని వీరికి పదోన్నతులు ఎలా కల్పించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూశాఖకు సంబంధించి సర్వీస్ మ్యాటర్లు చూడాల్సిన కలెక్టరేట్‌లోని ఏ-సెక్షన్‌కు విభాగాధిపతి లేకపోవడం..ఇటువంటి విషయాలపై ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేయాల్సిన సీనియర్ ఉద్యోగులు లేకపోవడమే ఈ ప్రక్రియ జరిగేందుకు కారణంగా కనపడుతోంది. ఇదిలా వుండగా జాయింట్‌కలెక్టర్ స్థాయిలోనే ఈ పదోన్నతుల ప్రక్రియ జరగ్గా జిల్లా పాలనాధికారికి కనీసం సమాచారం ఇవ్వలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో రెవెన్యూశాఖకు సంబంధించి కీలకంగా వున్న ఓ ఉద్యోగసంఘ ప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ అడ్‌హక్ పదోన్నతులపై జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా అడ్‌హక్ పదోన్నతులు పొందిన నలుగురిలో ఇప్పటికే ముగ్గురు తమకు ఆ పదోన్నతులు వద్దని లిఖితపూర్వకంగా జిల్లా అధికారులకు విన్నవించుకోవడం కొసమెరుపు..ఈ నేపథ్యంలో ఇచ్చిన పదోన్నతులకు బ్రేక్ పడగా పదోన్నతులు ఇచ్చేటప్పుడు సదరు ఉద్యోగులు పదోన్నతులు తీసుకొనేందుకు సుముఖంగా వున్నారా..లేదా..అనేది కూడా తెలుసుకోకుండా పదోన్నతులిచ్చినట్లు స్పష్టమవుతోంది.

## తెలుగుగంగ భూసేకరణ కార్యాలయంలో గాంధీజయంతి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** నెల్లూరులోని తెలుగుగంగ భూసేకరణకు సంబంధించిన రాపూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాపూరు ఎస్‌డీసీ సుధాకర్ ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## డిపిఓ కార్యాలయంలో గాంధీజయంతి వేడుకలు




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని ఆదివారం నెల్లూరులోని జిల్లా పంచాయితీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటుచేసిన గాంధీజీ చిత్రపటానికి డిపిఓ ధనలక్ష్మి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిపిఓ మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామస్వరాజ్యానికి బాటలు వేసిన మహనీయుడన్నారు. సత్యం-అహింస అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారతదేశానికి స్వేచ్ఛావాయువులు ప్రసాదించిన జాతిపితను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## నేటి యువతకు ఆదర్శం మహాత్మాగాంధీ..



**నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం :** అహింసే ఆయుధంగా బ్రిటీష్ వాళ్ళతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ అని ఆయన జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పేర్కొనారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మహాత్మాగాంధీ 153వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ అహింసే ఆయుధంగా ఎంతో సహనంతో బ్రిటీషర్లలకు ఎదురొడ్డి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత గాంధీజీదే అన్నారు. ఆయన చూపిన పోరాట మార్గం ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, సాభిర్‌ఖాన్, నారా.శ్రీనివాసులునాయుడు, ఖాదర్‌బాషా, గోద.పద్మ, గంగాధర్, సుశీలమ్మ, శ్రీదేవి, బొమ్మి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కలువాయిలో జాతిపితి జయంతి వేడుకలు




**కలువాయి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** కలువాయిలోని నాయిబ్రాహ్మణ కాలనీలోని పాఠశాల నందు కలువాయి వాసవీక్లబ్ ఆద్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్దులకు నోటిపుస్తకాలు, పలు విద్యాసామాగ్రితోపాటు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జాతిపిత ఆశయాలకు అణుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వాసవీక్లబ్ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ అద్యక్షులు సోమిశెట్టి చంద్రశేకర్, కార్యదర్శి మెంటా అనంతయ్య, కోశాధికారి కొలపర్తి సురేంద్రబాబు, జోన్ చైర్‌పర్సన్ పువా వ్వడి వెంకటకృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సుధాకర్, ఉపాధ్యాయులు కె .పెంచలయ్య విద్యార్దులు పాల్గోన్నారు.

## నేడే ట్రస్ట్‌లో ప్రతిభ పురష్కారాలు

**వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త:** వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ముప్పవరపు పౌండేషన్, ఆద్వర్యంలో సోమవారం జిల్లా పదోవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు ప్రతి ఏటా ముప్పవరపు పౌండేషన్ నగదు, మెమొంటోను అందజేయనున్నారు. ఈకార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు, లోకసభ స్పీకర్ హజరుకానున్నట్లు ట్రస్ట్ నిర్వహలు ఒక ప్రకటనలో తెలిపారు. అక్షర విద్యాలయంలో టెక్నికల్, ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించనున్నారు.

## సరస్వతీదేవి అలంకారంలో కామాక్షితాయి



**సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మండలంకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షితాయి సమేత సంగ మేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా అమ్మవారు సరస్వతీదేవి వీణ చేతబట్టి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆలయ అర్చకులు ,ఉభయకర్తలు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## అభ్యుదయ సేవా సంస్థలో గాంధీ జయంతి వేడుకలు



**కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కావలి పట్టణం రామమూర్తిపేటలోని అభ్యుదయ సేవా సంస్థ కార్యాలయంలో ఆదివారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభ్యుదయ సేవా సంస్థ అధ్యక్షులు సోమా శీనయ్య వజ్రోత్సవ జ్యోతిని వెలిగించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమా శీనయ్య, విక్రమ సింహపురి యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ వెంకట్రావు, ప్రముఖ న్యాయవాది ఆర్.శివకుమార్‌లు గాంధీజీ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎల్ జిల్లా కన్వీనర్ అబ్దుల్ అలీమ్, సంస్థ చైర్‌పర్సన్ ఎస్.విజయలక్ష్మి, ఎస్.శిశిధర్, సోషల్ వర్కర్ నటరాజ, కిరణ్‌కుమార్, ఎస్.వెంకట ఉద్దీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జాతిపిత జయంతి వేడుకలు



**పొదలకూరు అక్టోబర్ 2 ప్రభాతవార్త:** పొదలకూరు పట్టణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆదివారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ ఆవరణంలో గాంధీజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యనాయకులు మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం తీసుకొని వచ్చిన జాతిపిత మహాత్మగాంధీ ఆర్యవైశ్యులౌడం వైశ్యులు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఎన్నో పోరాటాలను అహింస వాదంతో ఆటుపోటులు ఎదుర్కొని స్వతంత్రం సిది ్ధంచే వరకు అని కులాలు మతాల సమన్వయంతో ఏకతాటిపై స్వాతంత్ర సాధనకు అలుపెరగని పోరాటం చేయడం చివరకు స్వతంత్రం సాధించడం గర్వకారణమని అన్నారు. భావితరాలకు గాంధీ గొప్పతనాన్ని తెలిపేందుకు ప్రతి ఏటా ఆయన కార్యక్రమాలను ఆర్యవైశ్యులు క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యనేతలు అమర్తలూరు చెంచయ్య, పొటి ్ట సుధాకర్, మణిస్వామి, ప్రభాకర్, డాక్టర్ జొన్నలద్ద బ్రహ్మయ్య, ఆదూరు సుబ్బులు, ఆకూలురు నారాయణ, ఆకులూరు హేమంత్, ఆకులూరు కామేశ్వరరావు, ఆకులూరు చంద్ర, మొగుళ్లూరు రమణయ్య, చిట్లూరు సుబ్రమణ్యం, ఆకులూరు సుబ్బారావు, కాకుమాని ధనుంజయ్, రామారావు, ఆకులూరు మదు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి



**సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త:** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ప్రసా ద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం జాతిపిత చూపిన మార్గాన్ని వారు మననం చేసుకున్నారు. తరువాత గ్రామసభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు, లక్ష్మీప్రసన్న, రమణమ్మ, వినోద్‌కుమార్, మాదవి, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళులు



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జాతిపితి మహాత్మగాంధీ జయంతిని ఆర్యవైశ్య ప్రముఖులు వాసవీక్లబ్ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అద్యక్షులు సొల్లేటి ప్రభాకర్ ,జిల్లా ఆర్యవైశ్యనాయకులు ఎం.వి శేషయ్య, మండల ఆర్యవైశ్య అద్యక్షులు దర్శి మాలకొండయ్య, ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతిపితి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, దర్శి బాల నరసింహరావు, సీనియర్‌నాయకులు ముల్లంగి వెంకటేశ్వర్లు, నరసింహరావు ,గాదంశెట్టి శ్రీనివాసులు, గుబా ్బ సూరి, కారంశెటి ్ట ప్రసాద్, బచ్చు సుబ్బారావు, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, దర్శి హరినారాయణ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పులికల్లులో వైబ్రట గ్రామసభ



**పొదలకూరు అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మండలంలోని పులికల్లు గ్రామ పంచాయితీలోని ఆదివారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ సర్పంచ్ జి.వి సుబ్బమ్మ, అద్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేశారు. స్వచ్ఛత హి-సేవా ముగింపు కార్యక్రమాన్ని సభలో ముగించారు. ఈ సభలో క్లాత్ మిత్రాలను ఘనంగా సత్కరించారు. అనంతరం పంచాయితీ సెక్రటరీ మాధవి మాట్లాడుతు గ్రామాలలో జరిగిన అభివృద్ధి మరియు ఆర్ధిక నివేదికలు భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులు కి సంబంధించి కార్యచరణ ప్రణాళికలను సభలో ప్రజలముందుంచారు. అక్టోబర్ 1 నుండి 31 వరకు జరుగు క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్న విషయాన్ని తెలిపారు. ఆయా గ్రామాలలో ప్రతి ఒక్కరు నేను నాఇంటిని పరిశరప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటామని పరిశుభ్రతను పాటిస్తామని ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, పెంచలరెడ్డి, ఇఒఎ, ఉపాధీహామి ఎన్ఎ, వాలింటరీలు, పొదుపు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీజీ బాటలో అందరు పయనించాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు పయనిస్తూ అనుకున్న విజయాలు సాధించాలని కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా కావలి మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గాంధీజీ గొప్పతనాన్ని కొనియాడారు. ఆయన త్యాగఫలితమే స్వేచ్ఛా స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శ్రీనివాసరావు, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట సచివాలయంలో గాంధీ జయంతి



**బిట్రగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, సచివాలయ కార్యదర్శి చైతన్య, సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంగా మెగా ఉచిత వైద్యశిబిరం



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** గాంధీజయంతిని పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని లయన్స్‌క్లబ్, అనన్య డయోబిటిక్ సెంటర్, ఎస్ఆర్ దంతవైద్యశాల సంయుక్తంగా మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ముఖ్య అతిధిగా లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఫైవ్‌స్టార్ పిఎంజిఎఫ్ లయన్ కె లీలాదర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె కామాక్షయ్యను, డాక్టర్ జావిద్‌ను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి వెంకటేశ్వర్లు, సెక్రటరీ లయన్ టివి రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ ఎం బాస్కర్, పాస్ట్ ప్రెసిడెంట్లు లయన్స్ క్లబ్ సభ్యులు పైడా రవీంద్రబాబు, దర్శి బాలనరసింహరావు, గాదంశెట్టి సత్యనారాయణ, కనిగెల్పుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బియంఆర్ యువసేన ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. షమీవుల్లా మిత్ర బృందం సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య, సిఐఎస్ఎఫ్ ఎస్ఐ శ్రీనివాసరావు, బిట్రగుంట కృష్ణ, బొంతా సుధీర్, చిలకా జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** అహింస అనే ఆయుధంతో స్వతం త్రం తెచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని బిజెపి నగర అద్యక్షులు రామిశెట్టి మోహన్, బిజెపి జిల్లా క్యార్యదర్శి కాసా శ్రీనివాసులు, ముల్లంగి వెంకటేశ్వర్లు, కొనియాడారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు విదేశి పాలన నుండి మన దేశాన్ని విడిపించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి జాతి పిత మహాత్మాగాంధీ అని అన్నారు. భారతదేశం అంటే భిన్నత్వంలో ఏకత్వం అని చాటిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థను గ్రామ పంచాయతీలో విలీనం చేయాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** సచివాలయ వ్యవస్థను గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని, గాంధీజీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం కావాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మాలేపాటి నాయకత్వంలో ఆదివారం గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయం నుంచి భారీగా టిడిపి నేతలు, కార్యకర్తలు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. మహాత్మా గాంధీ కృషితో 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం భారత రాజ్యాంగం గ్రామ పంచాయతీ వ్యవస్థని రూపొందించిందన్నారు. నిన్నటి వరకు అధికారంలో వున్న ప్రభుత్వాలు ఈ వ్యవస్థను కొనసాగించాయన్నారు. వైసిపి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా దుర్వినియోగం చేశారన్నారు. సర్పంచ్‌లకు వున్న అధికారాలను హరించి వేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం సర్పంచ్ ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని కించపర్చిందన్నారు. ఎన్నికైన సర్పంచ్‌లు కంటే తాత్కాలిక ఉద్యోగులైన వాలంటీర్లకు ఎక్కువ అధికారాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సచివాలయ కార్యదర్శులు, సచివాలయాలు, గ్రామ వాలంటీర్లు అందరూ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలోనే కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ గాంధీజీకి వినతి పత్రం అందజేశామని మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఉప్పుటూరి బాలగురుస్వామి, చంద్రశేఖర్, పోతుగంటి శ్రీకాంత్, కటకం రాము, ఎస్.కె.మస్తాన్, మంచాల ప్రసాద్, చవల రామకృష్ణ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి అలంకారం వద్ద చిన్నారులకు నోటిబుక్స్ పంపిణి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వరోజు సరస్వతీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా సింగ రాయకొండ కు చెందిన సుబ్బారావు, వారి స్నేహితులు ఉదయం అమ్మవా రికి సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు పలక లు, నోటి బుక్స్ అందించారు .ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంప తులు ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యు లు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిమండలంలో ఘనంగా గాంధీజయంతి వేడుకలు



**కలిగిరి, అక్టోబర్02, ప్రభాతవార్త;** అహింసకు ప్రతిరూపంగా నిలిచిన మహాత్మాగాంధీ జయంతివేడుకలు కలిగిరి మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రములలోనూ అన్ని పంచాయితీ కార్యాలయాల్లోనూ, వివిధకార్యాలయాల్లోనూ గాంధీజయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల తాసిల్దారు కార్యాలయంలో జరిగిన ఈవేడుకల్లో మండల తాసిల్దారు క్రిష్ణప్రసాద్ గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రార్థించారు. ఈసందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ స్వాతంత్రసమరంలో గాంధీజీచేపట్టిన అహింసా మార్గము తెల్లవారి గుండెల్ని సైతం గడడలాడించిందన్నారు. ఆమహాత్ముడు చూపిన అహింసామార్గం ఎందరికో ఆదర్శప్రాయమైందన్నారు. ప్రజలు క్షణికావేశాలు మాని అహింసామార్గంలో పయనిస్తే సాదించలేనిదంటూ ఏది లేదన్నారు. అందుకే పెద్దలు అక్టోబర్2ను గాంధీజయంతిగా పిలుస్తారని అలాంటి మహానేత జయంతిని జరుపుకోవడం ఎంతైనా ఆనందించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు. కలిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం గాంధీజయంతివేడుకలు ఘనంగా ఘనంగా జరుపుకున్నారు.

## మహాత్మా మన్నించు..వైసిపి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు.



**కలిగిరి, అక్టోబర్02, ప్రభాతవార్త;** మహాత్మా మన్నించు ఈ వైసిపి ప్రభుత్వానికి, నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు అంటూ కలిగిరి మండల టిడిపి నాయకులు వినూత్న రీతిలో మహాత్మాగాంధీ చిత్రపటినికి వినతి పత్రం అందజేసిన సంఘటన కలిగిరి మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆదివారం చోటుచేసుకుంది. గాంధీజయంతి సందర్భంగా కలిగిరిలోని బొల్లినేని క్యాంపుకార్యాలయంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా గాంధీజయంతివేడుకలు నిర్వహించారు. టిడిపి మహిళాసర్పంచులు కొందరు గాంధీజీ చిత్రపటానికి క్షీరాబిక్షేకం చేశారు. అనంతరం తెలుగుదేశంపార్టీకి చెందిన సర్పంచిలు, మండల నాయకుల ఆధ్వర్యంలో గాంధీజి చిత్ర పటానికి నివాళులు అర్పించి ,అర్జీఅందజేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూగాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైసిపి ప్రభుత్వంలో అమలు కావడంలేదన్నారు. అసలు గ్రామ సర్పంచిలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించినసర్పంచిల నిదులను దారిమళించారన్నారు. సర్పంచిలకు ఉండే అధికారాలను నిర్వీర్యంచేసిన ఘనత ఒక్కవైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు పోరాడినా ప్రభుత్వంలో చెలనం లేకపోవడంతో మహాత్ముడు పొందుపరచిన గ్రామ స్వరాజ్యం స్తితిపై వినతిపత్రం మహాత్ముని పాదాలచెంతుంచి నమస్కరించడం జరిగిందన్నారు దీనితోనైనా వైసిపి ప్రభుత్వానికిమంచి మనస్సు ప్రసాదించి సర్పంచిలనిదులు విడుదలచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు చాగంటి జైరామిరెడ్డి, ప్రదాన కార్యదర్శి కాకుమహేష్, మాజీ మండల అద్యక్షులు బిజ్జంక్రిష్ణారెడ్డి, చీమల తాతయ్య, మాదాల శ్రీనివాసులు, పూసాల వెంగపనాయుడు, పాములూరి మేకల విజయలక్ష్మి, మొక్కాబాబు, చిట్టేటి పెంచిలరావు, రాంబాబు ,వరప్రసద్, సూరేపల్లి మాదవ, నిశ్శంకర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** పసుపులేటి సుధాకర్ (పిఎస్ఆర్) ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు, ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఒంగోలు రమేష్ సంఘమిత్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ సంయుక్తంగా ఆదివారం ప్రముఖ వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు పర్యవేక్షణలో కావలి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు సలహాలు, సూచనలు అందజేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా అందజేశారు. వైద్యశిబిరంలో పాల్గొన్న వారికి భోజన వసతి కల్పించారు. అనంతరం పసుపులేటి సుగుణమ్మ జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ వైద్యశిబిరంలో ఒంగోలు సంఘమిత్ర వైద్యశాల జనరల్ మెడిసన్ వైద్యులు డాక్టర్ ఐ.జీవన్‌రెడ్డి, వెన్నెముక వైద్యులు డాక్టర్ గంగినేని మహేష్‌కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పెనుబాకు వీరబ్రహ్మయ్య, ఎముకలు, కీళ్ల వ్యాధి వైద్యులు డాక్టర్ పి.వెంకట రవీంద్రారెడ్డి, డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ చెన్నై నుండి నరములు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ యం.లక్ష్మీషాలిని, గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ సి.హెచ్.వినయ్‌వినోద్‌బాబులు పాల్గొని వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ పేదల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి, పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారన్నారు. ఈ శిబిరం విజయవంతానికి సహకరించిన పసుపులేటి సుధాకర్‌కు, రమేష్ సంఘమిత్ర వైద్యశాల సిబ్బందికి, ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ సంఘమిత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.శివకుమార్, సిబ్బంది, డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, సిబ్బంది, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డి.వై.ఎఫ్.ఐనేత షరీఫ్ మృతి



**జలదంకి, అక్టోబర్2, ప్రభాతవార్త:** జలదంకి మండల డి.వై.ఎఫ్.ఐనేత షక్.షరీఫ్ శనివారం రాత్రి మృతిచెందాడు. ఉన్నట్లుండి అనారోగ్య బారినపడడంతో హుటా హుటిన చికిత్సకై కావలికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యంకై నెల్లూరుకు రెఫర్ చేశారని ఆప్రయత్నంలో వుండగానే మార్గమధ్యంలోని తనువు చాలించినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలియజేశారు. అందరిలో తలలోనాలుకగా మెలిగే మంచిమనిషి ఆకాల మృత్యువాత పడ్డాడని తెలిసి గ్రామస్తులు పరుగున వచ్చి చూచి బావురుమన్నారు. వారి కుటుంభ సభ్యులను ఓదార్చి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మికసంఘ జిల్లా కమిటి సభ్యుడు తాళ్ళూరు. మాల్యాద్రి సి.పి.ఎం జిల్లా కమిటి సభ్యుడు పసుపులేటి పెంచలయ్య, సి.ఐ.టి.యు జిల్లా నేత రెహనాబేగంలతోపాటు, సి.పి.యం మండల నేత గడ్డం.మాల్యాద్రి, సీనియర్‌నుత రావి.మాల్యాద్రి, మేలంగి.ఆంతోని, కుట్టుబోయిన నారాయణ, మహిళానేత గడ్డ.ఇజయలక్ష్మి, నరసింహం, సి.పి.ఐ జిల్లానేత దమ్ము. దర్గాబాబు తదితరులు తరలివచ్చి మృతదేహం వద్ద జోహార్లర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. మృతునికి భార్య ఇద్దరు ఆడ పిల్లరు వున్నారు. పోషకుడు మృతి చెందడంతో ఆకుటుంభం రోడ్డున పడినట్లయిందని పలువురు గ్రామస్తులు విచారం వ్యక్తంచేశారు. షరీఫ్ సమస్యలపై గళమెత్తి పోరు సల్పేవాడని, సోషల్ మీడియాలో పార్టీ కార్యకలాపాలపై చురుకుగా స్పందించేవాడని పలువురు కొనియాడారు.

## నుడా వైస్‌చైర్‌పర్సన్‌గా బాపిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) వైస్‌చైర్‌పర్సన్‌గా టి.బాపిరెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న బాపిరెడ్డిని నుడా వైస్‌చైర్‌పర్సన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఉత్తర్వులు జారీచేశారు. కాగా నాయుడుపేట ఆర్‌డిఓగా, ఆత్మకూరు ఆర్‌డిఓగా, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్‌గా, జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓగా, జలవనరులశాఖామంత్రి ఓఎస్డీగా పనిచేసి జిల్లాపై సమగ్రమైన అవగాహన కలిగిన, సమర్దవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న బాపిరెడ్డిని నుడా వైస్‌చైర్‌పర్సన్‌గా నియమించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## ఘనంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలో వైసిపి నగర అధ్యక్షులు ఇన్నమూరి నరసింహారావు ఆద్వర్యం లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్య క్ర మంలో నగరపాలక పంచాయి తీ చైర్‌పర్సన్ మోర్ల సుబ్ర జ,పెన్నా డెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రం రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, బుచ్చి కో ఆపరేటివ్ రూరల్ బ్యాం కు చైర్మన్ మేనకూరు సీతారామిరెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గోని ముంబాయి రోడ్డులో నూతనంగా నేర్మించిన జాతిపిత మహా త్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు జాతిపిత మహాత్మా గాం ధీ గొప్పతనాన్ని ఆయన ఆదర్శలను మననం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో వైసిపినాయ కులు ఇప్ప గుంట విజయ్‌భా స్కర్‌రెడ్డి ,మై నార్టీనా యకులు షేక్ అల్లాబక్ష్,కోడూరు మదుసూదన్‌రెడ్డి, మోర్ల భరత్ కుమార్,మోర్ల మురళీ,శ్రీకాంత రెడ్డి,కౌన్సి లర్లు షేక్ షకిలాబేగం, చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల జయంతి , ఆర్యవైశ్యనాయకులు దర్శి బాల నరసిం హరావు,పమిడి రమేష్ , దర్శి హరినారాయణ, ఇనుగూరు సు బ్బారావు ,వాసవీకన్య కాపరమేశ్వరీ దేవస్థా నం ప్రెసిడెంట్ గునుపూడి శ్రీనివాసులు ,కౌన్సిలర్ యానా దిరెడ్డి,ప్రవల్లిక, తదితరులు పాల్గోన్నారు.

## గాంధీజీ అశయసాధనకు కృషి చేయాలి



**వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త** గాంధీజీ కలలు కన్న స్వరాజ్యము కోసన ప్రతి ఒక్కరు కృషి చేయాలని విక్రమ సింహపురిరిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.విక్రమ సింహపురి విశ్వవి ద్యాలయంలో ఆదివారం గాంధీజయంతి,లాల్ బహు దూర్ శాస్త్రీ, వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గాందీజీ,లాల్‌బహుదుర్, చిత్రపటానికి పూలమా లలు వేసినివాళ్లుర్పించారు.అనంతరం అయన మాట్ల డుతూ ఈ రోజు మనము అనుభవించే స్వచ్ఛ అనాటి మహనీయులు త్యాగఫలాలు ఫలితమే మనము స్వచ్ఛగా ఉన్నామన్నారు.ఆహించ అనే ఆయుధంతో దేనినైనా సాదించవచ్చు అన్నారు.విద్యార్థులు సోదరిభావంతో కలిసి, మెలసి, పనిచేసి విశ్వవిద్యాలయాని ఉన్నత స్దాయికితీసుకోని రావలన్నారు.ఈకార్యక్రములో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త,ఉద యశంకర్,అల్లం,సుజయ్ ఎన్ ఎస్‌ఎస్ తదితరులు పాల్గోన్నారు.

## పెనుగొండమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**బిట్రగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో వేంచేసి వున్న పెనుగొండమ్మ గ్రామ దేవత తిరునాళ్ళలో భాగంగా ఆదివారం పెనుగొండమ్మ తల్లిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం అంతా సుభిక్షంగా వుండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే వెంట కావలి మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, నియోజకవర్గ, మండల నేతలు, గ్రామ కాపులు పాల్గొన్నారు.

## వెంకయ్యకు స్వాగతం పలికిన సోమిరెడ్డి



**వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త** భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయడు జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం రేణిగుంట నుంచి రోడ్డు మార్గం ద్వారా వెంకటాచలం చేరుకున్నారు.వెంకటాచలం టోల్‌ప్లాజ వద్ద మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో టోల్‌ప్లాజ వద్ద టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.సోమిరెడ్డి శాలువ,పుష్పగుచ్చముతో వెంకయ్యానాయడుకి స్వాగతం పలికారు.అయన వెంట వెంకటాచలం టిడిపి మండల అద్యక్షులు గుమ్మడి రాజాయాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు కుంకాల దశరధ నాగేంద్ర ప్రసాద్,మావిళ్ళపల్లి శ్రీనివాసులునాయడు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో జగనన్న ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఆదేశించారు. ముసునూరు మెగా లేఅవుట్‌ను అధికారులతో ఆదివారం ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నవంబరు నెలాఖరు లోగా లబ్దిదారులకు జగనన్న ఇళ్ళను అప్పగించాలన్నారు. హౌసింగ్ సిబ్బం దికి పరిపాలనా సౌలభ్యం కోసం లేఅవుట్‌కు దగ్గరలో వున్న పద్మావతి కళాశాలలో హౌసింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాకరంగా జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం పేదవారి ఇంటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఒక్కొక్క లబ్దిదారుడుకు ఆరు లక్షల రూపాయలు విలువ చేసే ఆస్తిని ముఖ్యమంత్రి అందజేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కమిషనర్ వెంట హౌసింగ్ పిడి రంగప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాంసం అంగళ్ళపై ఆకస్మిక తనిఖీలు



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** గాంధీ జయంతిని పురస్కరించుకొని కావలి పట్టణంలో ఆదివారం మాంసపు విక్రయ షాపులపై మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వెటర్నరీ డాక్టర్, పురపాలక సిబ్బంది, సచివాలయ పోలీసులు పాల్గొని జెండా చెట్టు సెంటర్‌లో వున్న మాంసపు విక్రయ షాపులో నిల్వ వున్న మాంసాన్ని తగలబెట్టారు. ఈ సందర్భంగా వారు హెచ్చరికలు చేశారు. మాంసపు వ్యాపారస్తులు రోజుల తరబడి ఫ్రీజర్ బాక్సులో మాంసం వుంచి విక్రయిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు.ఈ తనిఖీలలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ బి.మహేష్, డి.వి.నాగేశ్వరరావు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయంలో గాయిత్రి యజ్ఞం



కలువాయి అక్టోబర్ 2 ప్రభాతవార్త శ్రీదేవి శరన్నవరాత్రి మహో త్సవాలలో భాగంగా కలువాయి లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆల యంనందు గాయత్రి యజ్ఞంను ఆలయ వ్యవస్దాపకులు నరసయ్య స్వామి ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని గాయిత్రి యజ్ఞ కుండీలు వద్ద హో మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయంలోని ఆదిలక్ష్మీ అమ్మవారికి విద్యాలక్ష్మీ అ లంకారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మొదటిగా ఆరాధాన,వే దవిన్నపం,గోష్టి ,సహస్రనామ కుంకుమా ర్చ న సాయింత్రం పల్లకీసేవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధానార్చకులు సుదర్శన సోమ శేఖర్ స్వామి, ఆద్వర్యంలో నిర్వహించారు. కలువాయి సొసైటీ అధ్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి,అమ్మవారిని దర్శించుకున్నారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తెచ్చిన జగనన్న



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను రూపొందించి ప్రజలకు సేవ చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కావలి వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి ట్రంకురోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీజీ బాటలో అందరు పయనించాలన్నారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, నల్లూరు వెంకట రమేష్, దామిశెట్టి సుధీంనాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, విజయ్‌కుమార్‌రెడ్డి, షాహుల్ హమీద్, పెట్టుగాని రమేష్, ఖమర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో తుగ్లక్ పరిపాలన



**కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యమని, పథకాలకు పేర్లు మార్చడం తప్ప ఒరిగిందేమీ లేదని, రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలు కూడా సంతోషంగా లేరని, తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరును మార్పు చేయడం నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షలు ఆదిఆరం నాటికి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడేళ్ల పాలనలో కోట్లాది రూపాయలు అప్పు చేసి అప్పుల ఆంధ్రగా మార్చేశారన్నారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉండడం జగన్‌మోమన్‌రెడ్డి పరిపాలనకు నిదర్శనం అన్నారు. అనుకోని విపత్కర పరిస్థితుల్లో కోవూరు ఎమ్మెల్యే చెప్పిన విధంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రధాని అయితే మహనీయుల పేర్లు ఏ పథకానికి ఉండవని ఎద్దేవా చేశారు. శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ , మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అడుగుజాడల్లో యువత పయనించాలని, వారి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నిరసన దీక్షలో ఇందుకూరుపేట గ్రామానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు భాలరవి, వెంకటరమణమ్మ, చౌదరి, సుధాకర్‌రెడ్డి, మస్తాన్, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, శ్యామ్, శివారెడ్డి, రవీంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహాత్ముని ఆశయాలు అనుసరణీయం





**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు అనుసరణీయమని జాతివున్నంతవరకు ఆయన జ్ఞాపకాలు మనకుంటాయని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. గాంధీజయంతి పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్ ఆవరణంలోని గాంధీజీ విగ్రహానికి కలెక్టర్, జేసీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. అహింసా సిద్ధాంతంతో దేశ స్వాతంత్ర్య పోరాటం నడిపించి స్వాతంత్రాన్ని సాధించి ప్రపంచానికి గాంధీజీ మార్గదర్శకులుగా నిలిచారన్న కలెక్టర్ అటువంటి మహనీయున్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గాంధీజీతోపాటు ఎంతోమంది స్వాతంత్ర సమయంలో తమ జీవితాలను త్యాగం చేశారన్న ఆయన అటువంటి మహనీయులను మర్చిపోకూడదన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామ-వార్డు సచివాలయవ్యవస్దను ఏర్పాటుచేసి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషిచేస్తున్నారన్న చక్రధర్‌బాబు రెవెన్యూ, పంచాయితీరాజ్, వైద్యఆరోగ్యశాఖలు గ్రామస్దాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించాల్సి వుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్న ఆయన ఈ కార్యక్రమానికి వచ్చే అర్జీలను పరిష్కరించేలా ఆయాశాఖల అధికారులు-సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటనారాయణమ్మ, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, డ్వామా పీడీ వెంకట్రావ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి షేక్‌షఫీమాలిక్, ఏపిఆర్‌ఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో ఘనంగా గాంధీజయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని ఆదివారం జిల్లాపరిషత్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. జెడ్పీ ఆవరణంలోని గాంధీజీ విగ్రహానికి జెడ్పీ సీఈఓ చిరంజీవి తదితరులు పూలమాలలు వేసి జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకి చెందిన పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామల్లేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా చండీహోమం



**నెల్లూరురూరల్, అక్టోబరు2 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని బుజబుజనెల్లూరు తల్పగిరికాలని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఆదివారం చండీహోమం నిర్వహించారు. అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రావిప్రోలు వెంకట సత్యప్రసాద్ - పద్మజ, బోనబోయిన ఆదిశేషు - చాముండేశ్వరి, చిరువెళ్ళ రాజ్యలక్ష్మి, ఆములూరు శ్రీనివాసులు - జ్యోతి, ఆదిమూలం శ్రీనివాసాచార్యులు - రమాదేవి, కాళహస్తి శరత్‌చంద్రబాబు - ఉషారాణి వ్యవహరించారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ కమిటి అధ్యక్షులు శేషయాదవ్, ఉపాధ్యక్షులు బసవయ్య, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి మిట్టా వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి నాగరాజారావు పర్యవేక్షిస్తున్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## సరస్వతీదేవి అలంకారంలో కామాక్షితాయి



**సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త** మండలంకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షితాయి సమేత సంగమేశ్వరుని సన్నిధిలోజరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సరస్వతీదేవి వీణ చేతబట్టి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించొని తరించారు. ఆలయ అర్చకులు,ఉభయకర్తలు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## సరస్వతిదేవి అలంకారంలో పార్వతీదేవి



**జలదంకి,అక్టోబర్2,ప్రభాతవార్త:**దశరా శరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం జలదంకి శివాలయంలో వేడు కలు ఘనంగా జరిగాయి.సరస్వతీదేవిగా పార్వతీమాతభక్తులకు దర్శనమిచ్చారు.చదువుల తల్లి సరస్వతీదేవిని దర్శించుకొని భక్తులు తరించారు.అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులుకుందుర్తి.సతీష్‌శర్మ అభిషేకాలు చేసి హారతులిచ్చారు.తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జానకీరామలింగేశ్వరస్వామి ఆలయం విద్యుత్‌దీప కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది.రాత్రి వేళ స్దానిక భక్తబృందం భనజకార్యక్రమం నిర్వహించ దంతోఅంతటా ఆద్యాత్మికశోభ సంతరించుకుంది.

## సాయీ మందిరంలో సరస్వతీదేవి అలంకరణ



**బిట్రగుంట,అక్టోబర్2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు రాజావీధిలోని స్వర్గీయ అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆద్దర్యంలో నిర్వహించబడుతున్న శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో ఆదివారం మూలా నక్షత్రం పురష్కరించుకొని చదువుల తల్లి శ్రీసరస్వతీదేవిని అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనగా సాయీ సేవకులు తమ సహాయ సహకారాలు అందించారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా బద్రకాళీఅమ్మవారు



**కలిగిరి,అక్టోబర్ 2, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా తెల్లపాడు బద్రకాళీ అమ్మవారు బక్తులకు దర్శనమిచ్చా రు.దశరా శవన్నవరాత్రులు కలిగిరి మండలంలోని ఆలయాల్లో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.మండల కేంద్రమైన కలిగిరి శివాలయంలో దశరా వేడుకలు ఘనంగా నిర్వ హిస్తున్నారు.ఆదివారం శ్రీపర్వత వర్ధినీ దేవి అమ్మవారు సర్వస్వతీ దేవి అలంకారంలో బక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. తెలపాడులోని శ్రీ బద్రకాళీ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి రూపంలో బక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. ఆలయ ధర్మకర్త జె. వెంకటేశ్వర్లు ఆద్వ ర్యంలో గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉబయ కర్తలుగా గ్రామానికి చెందిన కావేటి సీతా రామ య్య,కుమారిలు వ్యవహరించారు.

## సరస్వతి దేవి ఆలంకారంలో రాజరాజేశ్వరి

**కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవ స్థానంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అ మ్మ వారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మ నోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సప స్రనామ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఈపూరు రాధాకృష్ణారెడ్డి, శ్రీదేవమ్మ దంపతులు వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వ రూప్‌కుమార్‌రెడ్డిలు ఉన్నారు.

## సరస్వతిదేవి అలంకారంలో నాగవరపమ్మ



కోవూరు అక్టోబరు 12 ప్రభాతవార్త : కోవూరులో వెలసి యున్న శ్రీ నాగవరప్పమ్మ ఆలయంలో ఆదివారం ప్రాత:కాలమునే సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథ o సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీ పాలతో, పూలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఆదివారం అమ్మ వారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోనేటి కయ్యలు గ్రామస్తులు వ్యవహరించారు.రుత్వికులు సుబ్బ య్యస్వామి, వంశీ స్వామిలు ఉన్నారు.చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతిదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు అక్టోబరు 12 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శర న్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆదివారం సరస్వ తి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి మహన్యాసపూరక రుద్రా భిషేకం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా మెంటా రమేష్‌బాబు, లక్ష్మీకుమారి ద ంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, సంపత్‌కుమార్, అనిల్, నవీన్, హరి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## సరస్వతీదేవి అలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జున్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కామాక్షితాయి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్‌పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు ఆలయ ఇఒడ బ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్, తదితరులు పాల్గోన్నారు.

## నేడు లోక్‌సభ స్పీకర్ రాక

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 2 ప్రభాతవార్త** లోక్‌సభ స్పీకర్ శ్రీఓంబిర్లా సోమవారం జిల్లాకు రానున్నారు. బెంగుళూరు నుండి హెలీకాప్టర్ ఉదయం 950 గంటలకు వెంకటాచలంలోని స్వర్ణభారతిట్రస్ట్‌కు చేరుకొనే ఆయన అనంతరం నెల్లూరు చేరుకొని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడుతో కలిసి అక్కడ జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు నెల్లూరులోని పోలీస్‌పరేడ్‌గ్రౌండ్స్ నుండి హెలీకాప్టర్ ద్వారా చెన్నై వెల్తారు.